సింగపూర్ తెలుగు సమాజం స్వర్ణోత్సవాలకు కేటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 14 (తెలుగుప్రభ): సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నట్లు తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా వేడుకలు జరగనున్నాయన్నారు. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం తరఫున అధికారికంగా లేఖ రాశామని వెల్లడించారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం తాము కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

రైతులకు అండగా ఉండటమే నేరమా?

బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 14 (తెలుగుప్రభ): పోడు భూముల రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండటమే నేరమా అని రావుల శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిందా రైతుల పాదయాత్రకు బీఆర్ఎస్ పార్టీ మార్గమధ్యం లో మద్దతు తెలిపిందని వెల్లడించారు. ఉగ్రవాదులుగా, దొంగలుగా పోడు రైతులను భావించి రో డ్డుపై నిర్బంధం చేసి అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. అక్కడికి వెళ్లిన ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయడం దారుణంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ, రెవె న్యూ మంత్రులు ఎక్కడకు పోయారని ప్రశ్నించారు.

మాపై దయ లేదా?

కరీంనగర్ సుభాష్‌నగర్ కాలనీకి చెందిన కొట్టె జెరోమి జనవరిలో, చల్మెడ ఆనందరావు హాస్పిటల్‌లో చనిపోయాడు. ఫిబ్రవరి సర్టిఫికెట్ కోసం కుటుంబ సభ్యులు దరఖాస్తు చేశారు. కానీ దరఖాస్తుకు నేటికీ మోక్షం లభించలేదు.

కొత్తపల్లికి చెందిన సంగమల్ల మహేశ్ బర్త్ సర్టిఫికెట్‌లో అడ్రస్ మార్పు కోసం ఆగస్టు నెలలో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు తమ లాగిన్ లోకి రాలేదని కరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులు చెబుతున్నారు. దీంతో నేటికి పరిష్కారం కాలేదు.

- ఆ ఊర్లకు బర్త్, డెత్ సర్టిఫికెట్లు వస్తలేవు
- కొత్తపల్లి, బొమ్మకల్ వాసులకు తప్పని వెతలు
- ఆన్‌లైన్‌లో కనిపించని దరఖాస్తులు
- పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని యంత్రాంగం
- ఎట్టకేలకు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 14 (తెలుగుప్రభ): కరీంనగర్‌లో నగరపాలక సంస్థలో జనవరిలోనే ఐదు గ్రామపంచాయతీలు, ఒక మున్సిపాలిటీ విలీ నమయ్యాయి. అయినా ఇంకా అందులోని ఒక గ్రామ పంచాయతీతో పాటు ఒక మున్సిపాలిటీకి నగరపాలక సంస్థ సేవలు అందుబాటులోకి రావడం లేదు. వీటిని ఎంసీకేతో అనుసంధానం చేయాల్సిన అధికారులు నెలలు గడుస్తున్నా.. మీనమేషాలు లెక్కి స్తున్నారు. దీంతో సదరు గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. విలీనం జరిగిన వెంటనే సదరు గ్రామ పంచాయతీల రిజిస్టర్లు, రికార్డులు కరీంనగర్ నగరపాలక సంస్థ స్వాధీనం చేసుకోవా లని సీడీఎంఏ ప్రోసిడింగ్స్ జారీ చేసింది. దీంతో వెంటనే అధికారులు వాటిని స్వాధీనం చేసుకు న్నారు. ఆ తరువాత ఐదు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీకి సంబంధించిన అన్ని రకాల బర్త్ , డెత్ సర్టిఫికెట్లను మీసేవా ద్వారా పొందడంలో ఇబ్బందులు తలెత్తుతుంటే ఏప్రిల్ నెలలో సామాజిక కార్యకర్త ఫిర్యాదు చేయడంతో దుర్శేడ్, గోపాల్ పూర్, మల్కాపూర్, చింతకుంట జీపీల డేటాను ఎంసీకే మీసేవా వెబ్ లాగిన్‌లో పొందుపర్చారు. ఆ గ్రామాలకు సంబంధించిన సర్టిఫికెట్లు యథావిధిగా వస్తున్నాయి.

మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

2023 ఆగస్టులో జనన, మరణ నమోదుల చట్టంలో సవరణ చేశారు. అందరికీ డిజిటల్ బర్త్ సర్టి ఫికెట్స్ జారీ చేయాలనేది దీని సారాంశం. ఉద్యో గాలు, ఆధార్, పాస్‌పోర్టు, లైసెన్స్, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు, ఓటర్ కార్డుల కోసం విధిగా ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమైన ఈ సర్టి ఫికెట్ల జారీ విషయంలో బల్దియా అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఇప్పటికే నాలుగు గ్రామాల పేర్లను యూజర్ ఇంటర్ ఫేస్‌లో కలిపారు. వీటికి తోడు బొమ్మకల్, కొత్తపల్లిని చేరిస్తే సరిపోతుంది. బొమ్మకల్, కొత్తపల్లులు కలిపి 22వేలకుపైగా జనాభా ఉంటుంది. ఇక్కడి సామాన్యులు సర్టిఫికెట్లు పొందడం గగనంగా మారింది. ఈ టెక్నికల్ సమ స్యను పరిష్కరించే వీలున్నా సీడీఎంఏ, మీసేవా కమి షనరేట్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసి విసిగిపోయి బుధవారం మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశానని సామాజిక కార్యకర్త షాబుద్దిన్'తెలుగుప్రభ'కు చెప్పారు. హక్కుల కమిషన్‌లో తమకు న్యాయం జరు గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వీళ్లు చేసిన పాపమేంటి..?

నాలుగు గ్రామపంచాయతీలకు సంబం ధించిన డేటాను బల్దియాలో అప్‌డేట్ చేశారు. వారికి సంబంధించినవి యథావిధిగా సర్టిఫి కెట్లు వస్తున్నాయి. కానీ బొమ్మకల్, కొత్తప ల్లిలో మాత్రం రావడం లేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఏప్రిల్ తరువాత యథావిధిగా వస్తున్నాయి. కానీ ఫిబ్రవరి కన్నా ముందున్నవి మాత్రం ఆన్‌లైన్‌లో చూపించడం లేదు. దీంతో వాళ్లంతా ఇబ్బం దులు పడుతున్నారు. మే నెలలో సీడీఎంఏ, మీ సేవా కమిషనర్‌కు మరోమారు రిమైండర్ సైతం ఫిర్యాదులు చేశారు. అయినా నేటి వరకు స్పందన లేదు. బొమ్మకల్, కొత్తపల్లి మున్సిపాలిటీలకు చెందిన ప్రజలకు తమకు సంబంధించిన బర్త్, డెత్ సర్టిఫికెట్లను పొంద డంలో నానా తిప్పలు పడుతున్నారు. వాటిలో ఉన్న చిన్న చిన్న సవరణలు చేసుకోవాలంటే దరఖాస్తులు చేస్తున్నారే గానీ.. అవి బల్దియా మీసేవాలో కనిపించడం లేదు. దీంతో సర్టిఫి కెట్లు రావడం లేదు.

పోలీసుల కోసం డిస్టెన్స్ డిగ్రీ

హైదరాబాద్, ఆగస్టు 14(తెలుగుప్రభ): కేవలం ఇంటర్ పూర్తి చేసి పోలీస్ ఉద్యోగంలో చేరిన వారికి డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ శుభవార్త చెప్పింది. దూరవిద్యా విధానంలో సిబ్బంది డిగ్రీ పూర్తి చేసు కునేలా యూనివర్సిటీ అధికారులు అవకాశం కల్పించారు. ఈ మేరకు తెలంగాణ పోలీసుశాఖ, వర్సిటీ మధ్య ఎంవోయూ కుదిరింది. డీజీపీ జితేందర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి ఈ సందర్భంగా ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ.. శాంతి భద్రతాలు, నేరాలను అదుపు చేయడంలో తెలంగాణ పోలీసులకు మంచి పేరు ఉందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖతో చేసుకున్న ఒప్పందం చారిత్రాత్మకం అన్నారు. ఒప్పందం ప్రకారం.. ఇంటర్ పూర్తి చేసిన పోలీసు సిబ్బందికి డిగ్రీ చేసేందుకు వీలుగా పలు కోర్సులు అందుబాటులో ఉంచామని తెలి పారు. తెలంగాణ పోలీస్ శాఖలో 100 శాతం గ్రాడ్యుయేట్స్ ఉండాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ శాఖలో 30 వేల మంది సిబ్బంది ఇంటర్ పూర్తి చేసిన వారు ఉన్నారని చక్ర పాణి తెలిపారు. ఉత్తమ పోలీసింగ్‌కు అవసరమైన మెటీరి యల్ సైతం ఆన్‌లైన్‌లో అందిస్తామన్నారు.

సిబ్బంది ఇదో మంచి అవకాశం

డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ గ్రాడ్యుట్స్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 30 వేల మంది పోలీసు సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని తెలిపారు. 40 ఏళ్ల లోపు వారికి తొలుత ప్రాధాన్యం ఇస్తామన్నారు.

వర్సిటీ అందించే కోర్సులు

సాఫ్ట్ స్కిల్స్, ఆఫీసు ఆటోమేషన్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, పబ్లిక్ రిలేషన్స్, మీడియా మేనేజ్ మెంట్, సైబర్ క్రైమ్, డిజిటల్ పోలిసింగ్, హ్యూమన్ రైట్స్, సోషల్ అవర్నెస్, డిజిటల్ మీడియా, హ్యూమన్ రిసోర్స్ మ్యానేజ్‌మెంట్ తదితర కోర్సులు అందుబాటులో ఉంటాయి.

న్యాయ వ్యవస్థకు సలాం

- కాంగ్రెస్, బీజేపీకు సుప్రీం తీర్పు చెంపపెట్టు
- గవర్నర్ వ్యవస్థతో నాటి ప్రభుత్వానికి ఇబ్బందులు
- రేవంత్ రెడ్డిది బీసీ వ్యతిరేక వైఖరి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 14(తెలుగుప్రభ): గవ ర్నర్ కోటాలో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ఇద్దరు ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీ నియా మకం చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెంపపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఆ రెండు పార్టీలు రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని మండిపడ్డారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ చేసిన సిఫారసును పట్టించుకోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ చులకనచేశారని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టిందని ఆరోపించారు. త మ ప్రభుత్వ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లు సిఫారసు చేసి తన బీసీ వ్యతిరేక వైఖరిని రేవంత్‌రెడ్డి చాటుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నామినేట్ చేసిన బలహీనవర్గాల అభ్యర్థు లకు అడ్డుతగిలి, రాజ్యా ంగ నియమాలను ఉల్లం ఘించిన బీజేపీ, కాంగ్రెస్‌కు రాజ్యా ంగంపై గౌ రవం లేదన్నారు. రాజ్యాంగ వ్యవస్థల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన న్యాయవ్య వస్థకు సలాం చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

కాళేశ్వరంపై బురద జల్లడమే వాళ్ల పని

మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాద ఘంటి కలు, నిన్న మంజీరా బరాజ్‌కు పొంచి ఉన్న ముప్పు, నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగు తున్నా పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళే శ్వరంపై బురదజల్లడం వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనమని కేటీఆర్ 'ఎక్స్'లో గురువారం ధ్వజమె త్తారు. ప్రాజెక్టుకు రిపేర్లు వస్తుం టాయనే విష యాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బరాజ్‌లోని రెండు పిల్లర్లను బాచిగా చూపించి, కమిషన్ పేరిట కక్షగట్టడం దుర్మార్గమన్నారు. మంజీరా బరాజ్‌కు ప్రమాదం ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథార్టనైజేషన్ బృందం చేసిన హెచ్చరికలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్ర హం వ్యక్తం చేశారు. జూరాల, మంజీరా, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బరాజ్‌కు మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.

రైతుల తరఫున పోరాడితే అరెస్టు చేస్తారా

పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొ మురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచినందుకు బీఆర్ఎస్ ప్రధాన కార్య దర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా ఇతర నాయకు లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని కేటీఆర్ ఖం డించారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడు దల చేశారు. పోడు రైతులను వేధించడం ఆపి, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ అసమర్థ పాలనతోనే ఆర్థిక సంక్షోభం

ప్రభుత్వ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం నెలకొన్నదని కేటీఆర్ విమర్శించారు. వరుసగా రెండు నెలలపాటు తెలంగాణ ద్రవ్యో ల్బణం మైనస్‌లోకి పోవడం ఆర్థిక వ్యవస్థ పతనా నికి స్పష్టమైన నిదర్శనమన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం – 0.44 శాతంగా ఉండగా, జాతీయ సగటు +2.10 శాతంగా ఉందన్నారు. జూన్‌లో రాష్ట్రంలో – 0.93%గా ఉంటే, దేశవ్యాప్తంగా +1.55%గా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత తీవ్రంగా ఉందన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మంద గించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపు ణుల సూచనలను పట్టించుకోవాలన్నారు. 'హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్' అంటూ ధ్వజమెత్తారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవం తమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

PADMALAYA TELEFILMS LIMITED
Regd.Off : 8-3-222/1/23, Madhura Nagar, Yousuf Guda, Hyderabad - 500 038.
30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక (రూ.లక్షలలో)

వివరములు	ముగిసిన 3 నెలలు 30.06.2025 ఆడిట్ చేయనివి	గడచిన కాలపు ఇదే 3 నెలలు 31.03.2025 ఆడిట్ చేసినవి	గడచిన గత కాలపు ఇదే 3 నెలలు 30.06.2024 ఆడిట్ చేయనివి	ముగిసిన 12 నెలలు 31.03.2025 ఆడిట్ చేసినవి
I కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	3.60	3.50	3.10	23.70
II మొత్తం వ్యయం	10.75	14.85	15.06	50.94
III లాభం /(నష్టం) కార్యకలాపాల నుండి పన్ను & మినహాయింపదగిన ఐటంలకు ముందు (I-II)	(7.15)	(11.35)	(11.96)	(27.24)
IV లాభం /(నష్టం) పన్నుకు ముందు	(7.15)	(11.35)	(11.96)	(27.24)
V లాభం /(నష్టం) కాలానికి	(7.15)	(11.35)	(11.96)	(27.24)
VI ప్రతి ఈక్విటీ షేర్లపై ఆదాయం (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు)				
(1) బేసిక్	(0.04)	(0.07)	(0.07)	(0.16)
(2) డైల్యూటెడ్	(0.04)	(0.07)	(0.07)	(0.16)
VII ప్రతి ఈక్విటీ షేర్లపై ఆదాయం (నిలిపివేసిన & కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు)				
(1) బేసిక్	(0.04)	(0.07)	(0.07)	(0.16)
(2) డైల్యూటెడ్	(0.04)	(0.07)	(0.07)	(0.16)

సూచనలు:
1. ఈ నివేదిక ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఆగస్టు 2025న జరిగిన వారి సంబంధిత సమావేశములలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలపై చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్ష నివేదికను సమర్పించినారు.
2. ఈ ఫలితాలు భారతదేశంలో సాధారణంగా అంగీకరించబడే ఇతర అక్కౌంటింగ్ మూలసూత్రాలు మరియు అందులో జారీ చేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 మరియు వర్తించు ఐఎన్‌డి ఎఎస్-34 ఇంటెరిం ఫైనాన్షియల్ రిపోర్టింగ్‌లో ఉన్న రికగ్నేషన్ మరియు మెజర్‌మెంట్ మూలసూత్రాలకు అనుగుణంగా తయారు చేయబడినవి.
3. గత కాలపు / సంవత్సరపు సంఖ్యలు అవసరమైన చోట రీగ్రూప్ చేయబడినవి / తిరిగి వర్గీకరించబడినవి.
4. కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌లో పనిచేస్తున్నందున ఇఎన్‌డి ఎఎస్-108 వర్తించదు.

For PADMALAYA TELEFILMS LTD
Sd/-
G.V. NARASIMHA RAO
CEO & EXECUTIVE DIRECTOR
(DIN : 01763565)
Place : Hyderabad
Date : 14th August 2025

టాటా క్యాపిటల్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: టవర్ ఎ, 11 వఅంతస్తు, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పరేల్, ముంబాయి-400013
శాఖా చిరునామా : ప్లాట్ నెం.3, 4, 5 & 6, రోడ్డు నెం.3, ఆటో ప్లాజా, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదువబడుతూ రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదువబడుతూ రూల్ 8(6) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

రుణ ఖాతా నెం. 5402138: డా. ఎన్.అనురాధ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన ఒక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీగా **టాటా కంపెనీ లిమిటెడ్ (టిసిఎల్)** మరియు రిజిస్టర్డ్ కార్యాలయం పెనిన్సుల బిజినెస్ పార్క్, టవర్ ఎ, 11వ అంతస్తు, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పరేల్, ముంబాయి 400013 మరియు **తెలంగాణ** వద్ద ఇతర ప్రదేశాలలో ఒకట్రైన బ్రాంచ్ కార్యాలయం కలిగి ఉంది ("బ్రాంచ్"). జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ముంబాయి వారి **తేది 24.11.2023** ఉత్తర్వుల ప్రకారం టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("టిసిఎఫ్ఎస్ఎల్") మరియు టాటా క్లీన్‌టెక్ క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిసిఎల్") ఐదిలీ చేసుకొనేవారిగా మరియు టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్") ఐదిలీ అయిన వారిగా, వారి మధ్య కంపెనీల చట్టం, 2013 లోని ఇతర వర్తించు నిబంధనలు మరియు సెక్షన్ 66తో చదువబడుతూ సెక్షన్‌లు 230 నుండి 232 లోని నిబంధనల క్రింద ఏర్పాటు అయిన పథకం క్రింద మంజూరు చేసినారు ("సదరు పథకం"). టిసిఎఫ్ఎస్ఎల్ మరియు టిసిసిఎల్ (ఐదిలీదారు అయిన కంపెనీలు)తో పాటు వారు **తేది 01.01.2024** నుండి ప్రభావితం అవుతూ నడుస్తున్న సంస్థగా అన్ని ఆస్తులు, అసెట్స్‌లు, హక్కులు, ప్రయోజనములు, ఆసక్తి, విధులు, ఆబ్లిగేషన్‌లు, రుణములు, కాంట్రాక్ట్‌లు, ఒప్పందములు, సెక్యూరిటీలు మొదలైన వాటితోపాటు టిసిఎల్‌తో విలీనమైనారు. సదరు ఉత్తర్వు మరియు పథకం అనుసరించి టిసిఎఫ్ఎస్ఎల్ ద్వారా అమలుపర్చిన అన్ని నిబంధనల డాక్యుమెంట్లతో మరియు దరఖాస్తు కంపెనీకి ఐదిలీ చేస్తున్న వాటితో సంబంధించి అన్ని రావలసిన వాటితో పాటు మరియు (రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు) నిబంధనల అనుసరించి క్లెయిం చేసుకొనుటకు టిసిఎల్ వారు పూర్తి హక్కులను కలిగి ఉన్నారు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత / సహ రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా **టాటా క్యాపిటల్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/టిసిఎల్)**కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) (2022 యొక్క నెం. 54)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసును అనుసరించి టాటా క్యాపిటల్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది. ఈ క్రింద తెలిపిన సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నదో" & "ఏది ఎలా ఉందో" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన & రికోర్స్ పద్ధతి కాకుండా తేది 09 సెప్టెంబర్, 2025న** అమ్మబడును.

సెక్యూర్డ్ రుణం వసూలు చేసుకొనుటకు మరియు రుణగ్రహీత & సహ రుణగ్రహీతలు / హామీదారు అయిన **(1) డా. ఎన్. అనురాధ భర్త లేట్ డా. చంద్రశేఖర్ రామకృష్ణప్ప,** ఇం.నెం. 1-9-3/1/1, అనురాధ నర్సింగ్ హోమ్ దగ్గర, అజాంపుర కాలనీ, మెదక్, తెలంగాణ-502110; **(2) డా. ఎన్. అనురాధ భర్త లేట్ డా. చంద్రశేఖర్ రామకృష్ణప్ప,** ఫ్లాట్ నెం.లు 103, 104, 105 & 106, ఇంటి నెం. 12-13-308/ఎ, కృష్ణ ప్రియ అపార్ట్‌మెంట్స్, తార్నాక, హైదరాబాద్-500003; **(3) డా. ఎన్. అనురాధ (మరణించినందున సహ దరఖాస్తుదారు డా. చంద్రశేఖర్ రామకృష్ణప్ప యొక్క చట్టబద్ధ వారసులు)** ఇం.నెం. 1-9-3/1/1, అనురాధ నర్సింగ్ హోమ్ దగ్గర, అజాంపుర కాలనీ, మెదక్, తెలంగాణ-502110; **(4) మెస్సర్స్ నవ్య చిల్డ్రన్ హాస్పిటల్,** ఇం.నెం. 1-9-3/1/1, అనురాధ నర్సింగ్ హోమ్ దగ్గర, అజాంపుర కాలనీ, మెదక్, తెలంగాణ- 502110 వారి నుండి రుణ ఖాతా నెం. 5402138కు సంబంధించి తేది **06 ఆగస్టు-2025 రూ.1,21,05,818.56/- (ఒక కోటి ఇరవై ఒక లక్షల ఐదు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మరియు యాభై ఆరు పైసలు మాత్రమే)** వసూలు చేసుకొనుటకు సెక్యూర్డ్ ఆస్తిని అమ్మబడును.

తదుపరి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు అమ్మకం ఏదేని వాయిదా / నిరంతర వాయిదా వేయబడినచో టిసిఎల్, బ్రాంచ్ కార్యాలయం **ప్లాట్ 3, 4, 5 & 6, రోడ్డు నెం.3, ఆటో ప్లాజా, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034** వారి ద్వారా **09 సెప్టెంబర్, 2025న మ. 2.00 గం.లకు** ఇ-వేలం ద్వారా అమ్మబడును.

ఆస్తి కొనుగోలు కొరకు ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు **టాటా క్యాపిటల్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ద్వారా **08వ రోజు సెప్టెంబర్, 2025 సా. 5.00 గం.ల** వరకు సీలు వేసిన ఇ-వేలమును అందుకోబడును.

సెక్యూర్డ్ ఆస్తి వివరము	స్వాధీనత రకం భౌతికంగా / సింబాలిక్	రిజర్వు ధర (రూ.)	ఐయానా సొమ్ము (రూ.)
ఆస్తి నెం.1: సికింద్రాబాద్, తార్నాక, వీధి నెం.19లోని సర్వే నెం. 182లో నెం.12-13-308/ఎ ఆవరణంలో మొత్తం 767 చ.గ.లకు గాను 36 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యపు వాటాతోపాటు 875 చ.అ. ల కట్టుబడి ప్రదేశంతో నిర్మించిన కృష్ణ ప్రియ అపార్ట్‌మెంట్స్ అను పేరు గల భవనంలోని ఫ్లాట్ నెం. 103 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.104; దక్షిణం: ఖాళీ ప్రదేశం; తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నెం.102 మరియు పడమర: ఖాళీ ప్రదేశం.	భౌతికంగా	రూ. 22,43,000/- (ఇరవై రెండు లక్షల నలభై మూడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,24,300/- (రెండు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)
ఆస్తి నెం.2: సికింద్రాబాద్, తార్నాక, వీధి నెం.19లోని సర్వే నెం. 182లో నెం.12-13-308/ఎ ఆవరణంలో మొత్తం 767 చ.గ.లకు గాను 36 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యపు వాటాతోపాటు 875 చ.అ. ల కట్టుబడి ప్రదేశంతో నిర్మించిన కృష్ణ ప్రియ అపార్ట్‌మెంట్స్ అను పేరు గల భవనంలోని ఫ్లాట్ నెం. 104 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం; దక్షిణం: ఫ్లాట్ నెం.103; తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నెం.105 మరియు పడమర: ఖాళీ ప్రదేశం.	భౌతికంగా	రూ. 22,43,000/- (ఇరవై రెండు లక్షల నలభై మూడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,24,300/- (రెండు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)
ఆస్తి నెం.3: సికింద్రాబాద్, తార్నాక, వీధి నెం.19లోని సర్వే నెం. 182లో నెం.12-13-308/ఎ ఆవరణంలో మొత్తం 767 చ.గ.లకు గాను 25 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యపు వాటాతోపాటు 570 చ.అ. ల కట్టుబడి ప్రదేశంతో నిర్మించిన కృష్ణ ప్రియ అపార్ట్‌మెంట్స్ అను పేరు గల భవనంలోని ఫ్లాట్ నెం. 105 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం; దక్షిణం: కారిడార్ & మెట్లు; తూర్పు: ఫ్లాట్ నెం.106 & కారిడార్ మరియు పడమర: ఫ్లాట్ నెం. 104	భౌతికంగా	ర